

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 18 ఆగస్టు 2025 పేజీలు 9


# కలెక్టరేట్‌లో కామాంధుడు...?

▶▶ మద్యం సేవించే విధులకు హాజరు...? ▶▶ కామాంధునికి దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన కాలనీవాసులు...



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి కన్ను మిన్ను ఎరుగక, అభము శుభము తెలియని ఓ చిన్నారి పై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి... వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న పరిగి నియోజకవర్గానికి చెందిన నరేందర్ (45) అనే కామాంధుడు అప్పటికే మద్యం సేవించి ఫుట్ పాత్ పై నిల్చున్నాడు .శనివారం గోకులాష్టమి పండగను పురస్కరించుకుని పాఠశాలలకు ప్రభుత్వ సేలవు ఉండడంతో సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయం ముందున్న కాలనీ చిన్నారులు ఆ కార్యాలయం ఆవరణలో ఆడుకోవడానికి వెళ్లారు. ఆడుకుంటున్న చిన్నారులను కాసేపు పరిశీలించి వారిలో ఒక చిన్నారితో మాయ మాటలు చెప్పి దగ్గరకు తీసుకుని అసభ్యంగా ప్రవర్తించాడు. కామాంధులు చేష్టలకు వణికిపోయిన ఆ చిన్నారులు అక్కడి నుంచి వెక్కి వెక్కి ఏడుస్తూ తల్లిదండ్రులకు వద్దకు వచ్చి జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ విషయమై వెంటనే స్పందించిన తల్లిదండ్రులు కామాంధుని పట్టుకోవడానికి కలెక్టర్ కార్యాలయంలోకి పరిగెత్తడంతో నిందితుడు పొదల చాటున దాక్కున్నాడు. అప్పటికే కాలనీవాసులు పలువురు అక్కడికి చేరుకోవడం ఆ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించడంతో పొదల మాటున దాక్కున్న నిందితుడు నరేందర్ ని పట్టుకొని కలెక్టరేట్ కార్యాలయం గేటు బయట దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు ఆ చిన్నారుల తల్లిదండ్రులు వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన సిఐ భీమ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం పట్ల సర్వత్ర జిల్లా కేంద్రంలో చర్చనీ అంశంగా మారింది.

ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగి అంశము మరవకముందే ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం పట్ల అటు ప్రభుత్వ యంత్రాంగంలో ఇటు ప్రజలలో కలెక్టరేట్ కార్యాలయం పనితీరు ఈ విధంగా తయారయిందని సర్వత్రా చర్చగా మారింది. ఇదిలా ఉంటే కొంతమంది ఉద్యోగులు సైతం మద్యం సేవించి విధులకు హాజరవుతున్నట్లు, సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు సైతం కలెక్టరేట్ కార్యాలయం పై సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకొని కలెక్టరేట్ కార్యాలయం పనితీరు మస్కబారకముందే చక్క దిద్దితే బాగుంటుందని ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది.



GOVERNMENT OF TELANGANA
CO-OPERATIVE DEPARTMENT
IDENTITY CARD
Emp. ID No. 2300167
NARENDER.S
Junior Assistant
O/o Dist. Co-Operative Office,
Vikarabad Dist.
District Coop Officer

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు

# ప్రతీక బోనాలు

## మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక భోనాల పండుగని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండంలోని లేమూరులో జరిగిన పోచమ్మ, పెద్దమ్మ తల్లి బోనాల వేడుకల్లో సబితారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి కురుణకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భగవంతుని ఆమె వేడుకున్నారు.కార్యక్రమంలో తెలంగాణ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, ఆలయకమిటీ చైర్మన్ ఎడ్ల నారాయణ, భాషమోని యాదయ్య, సీనియర్ జర్నలిస్ట్ బొద్రమోని నరందర్  ముదిరాజ్, ఎడ్ల బాబురావు, డిల్లీ శ్రీనివాస్, డిల్లీ గణేష్, పరంజ్యోతి, మేఘనాథ్‌రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో కొత్త రాతిచిత్రాల తావు

- పరిశోధకులు అహోబిలం కరుణాకర్,ఎండి.నసీరుద్దీన్ గుర్తింపు - యాద్గార్ పల్లిలో తెలంగాణ 86వ శిలాశ్రయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) : భారతదేశంలో వందలాది రాతిచిత్రాల తావులు వెలుగులోకి వచ్చాయి. వాటిలో యునెస్కో గుర్తింపు పొందిన మధ్యప్రదేశ్‌లోని భింబెట్కా శిలాశ్రయం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. తెలంగాణలో పాండవులగుట్ట రాతిచిత్రాల ప్రత్యేకతకు పేరు గాంచింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 85 రాతిచిత్రాల తావులు గుర్తించబడ్డాయి. తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం యాద్గార్ పల్లి గ్రామంలో కొత్త రాతిచిత్రాల తావు బయటపడటంతో సంఖ్య 86కి చేరింది. ఈ ఆవిష్కరణను కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకులు అహోబిలం కరుణాకర్, ఎండి. నసీరుద్దీన్ సంయుక్తంగా గుర్తించారు. మిగతా 2లో



# దారుణంగా తయారైన కేబీ దొడ్డి- రాయన్నగూడ రోడ్డు

▶▶ అడుగడుగున గుంతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానిక ప్రజలు ▶▶ మొయినాబాద్ - శంషాబాద్ మండలాలను కలిపి లింకు రోడ్డు ▶▶ 8 ఏళ్ల క్రితమే చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) : కేవీ దొడ్డి నుంచి రాయలగూడ గేటుకు వెళ్లే దారిలో కిలోమీటర్ దూరం నిలిచిపోయిన రోడ్డు పనులు వేయకుండా కోర్టులో కేసు వేసిన రియాల్టర్ రైతులను మోసం చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రియాల్టర్ నష్టపరిహారం కోసం కోర్టులో కేసు ఆరేళ్లుగా పనులు నేర్చుకోవడంతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగడుగునా గుంతలు పడడంతో నడుము నొప్పి బారినపడుతుంది. మిగతా 2లో

# వైభవంగా బోనాల ఉత్సవాలు






ఆమనగల్లు, మేజర్ న్యూస్, (ఆగస్టు 17) : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి క గా బోనాల ఉత్సవాలను, అత్యంత వైభవంగా నిర్వహించచడం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఆ సంఘం నాయకుడు పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రం కేశవులు, సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సంఘం లోని ప్రతి ఇంటి నుండి మహిళలు స్థానిక దేవాలయానికి చేరుకున్నారు, అంతకుముందు శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు, ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కోట మైసమ్మ దేవాలయానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలను సమర్పించారు. ఉత్సవాలలో మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై వేడుకల్లోపాల్గొన్నారు. వేడుకల్లో గౌడ సంఘం నాయకులు, అల్లాజిగౌడ్, రవీందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, కుమార్ గౌడ్ ,నిరంజన్ గౌడ్, శ్రీను గౌడ్, యాదయ్య గౌడ్ ,కుమార్ గౌడ్,మహిళలు, చిన్నారులు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు

## బెంగాల్ రాష్ట్రానికి చెందిన యువకుడు అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):బెంగాల్ రాష్ట్రానికి చెందిన యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన గోలమాలి లస్కర్, మహేశ్వరం నియోజకవర్గం, హర్షగూడలో మెస్ మార్కర్ కంపెనీలో లేబర్ గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు సబీర్ హాలీస్సేన్ రెండు నెలల క్రితం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చి తుక్కుగూడలో నివసిస్తూ, మెస్ మార్కర్ కంపెనీలో కార్మికుడిగా చేరాడు. ఈనెల 6న మధ్యాహ్నం 3 గంటలకు సబీర్ హోస్సేన్ అక్కడ పని చేయనని, తన స్వస్థలానికి వెళ్ళిపోతానని, తన స్నేహితుడికి చెప్పి తనకు రావలసిన డబ్బు తీసుకొని, అక్కడినుండి వెళ్ళిపోయాడు. మరుసటి రోజు 7న గోలమాలి లస్కర్ తన స్నేహితుడు సబీర్ హోస్సేన్ ఫోన్ నెంబర్ కి కాల్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. అనంతరం తన స్నేహితుడి తల్లిని సంప్రదించగా, సబీర్ హోస్సేన్ అక్కడికి రాలేదని తెలిపింది. దీంతో గోలమాలి లస్కర్ తన స్నేహితుడు సబీర్ హోస్సేన్ గురించి తెలిసిన బంధువుల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో, గోలమాలి లస్కర్ పహాడి షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# వివాహ బంధం జన్మజన్మల బంధం

నూతన వధూవరులను ఆశీర్వదించిన దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):వివాహ బంధం జన్మజన్మల బంధం అని టిపిసిసి సభ్యులు, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుమారుడు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, దివ్య రెడ్డిల నూతన వివాహ శుభకార్యానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పామిడి చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ గౌడ్, జానకి రామ్ గౌడ్, కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చారి, సుభాన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5వ, 26వ డివిజన్లో డ్రైనేజీ పనులు ప్రారంభం

**"ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి పనులను పరిశీలించుటా..."**






బాలాపూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 17): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ, 26వ డివిజన్ లలో వినాయక హిల్స్ ఫేస్ 1,2,3, మధురానగర్ , న్యూ మధుర నగర్, శ్రీ హిల్స్ కాలనీ లలో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యలను ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి పర్యటించి ఆదివారం పరిష్కరించారు. అనంతరం డ్రైనేజీ పనులు ప్రారంభించి నాణ్యతగా ఉండేటట్లు చూడాలని ఏఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కాలనీలో డ్రైనేజీ పనులను తరగతిగా పరిష్కరించడం వల్ల ప్రత్యేకంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కే.ఎల్.ఆర్ కి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి కమిషనర్ సరస్వతి కి కార్పొరేషన్ ఏ ఈ , డి ఈ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్లు , వైస్ ప్రెసిడెంట్ , మధుర నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ రెడ్డి, వినాయక హిల్స్ ఫేస్ 2 ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి, న్యూ మధుర నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాంరెడ్డి,ప్రతాప్ రెడ్డి, వినోద్ నాయక్, పుల్లారెడ్డి రాంరెడ్డి, యాదిరెడ్డి, వెంకటేష్, రాకేష్, శ్రీశైలం, యాదయ్య గౌడ్, శర్మ, రామరావు, తిరుపతయ్య, గోవిందు, వెంకటేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# దారుణంగా తయారైన కేబీ దొడ్డి- రాయన్నగూడ రోడ్డు



**మొదటిపేజీ తరువాయి...** వాహ నదారులు ప్రభుత్వాలు మారిన రోడ్డు పరిస్థితి మారడం లేదు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిసర గ్రామాల ప్రజలు వాహనదారులు ఆదివారం వాహనాలు ఆపి నిరసన తెలిపిన స్థానికులు బీజాపూర్ రహదారి శంషాబాద్ -షాబాద్ రోడ్డుకు లింకు రోడ్డు రోజుకు 20 నుంచి 30 వేల వాహనాల రాకపోకలు 10 మండలాలకు దగ్గరి దారి గచ్చిబౌలి వైపు పనిచేసే ప్రైవేటు ఉద్యోగులు జేపీఐటి భాస్కర మెడికల్ కాలేజ్ విద్యాజ్యోతి కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల రాకపోకలు ఈ రోడ్డుపైనే గచ్చిబౌలి నుంచి హైతాబాద్ ఇండస్ట్రియల్ పార్కు ఉద్యోగులు ఈ రోడ్డుపైన వెళ్తున్నారు.

# మేడ్చల్ జిల్లాలో కొత్త రాతిచిత్రాల తావు





**మొదటిపేజీ తరువాయి...** ఈ తావు 17.401043 ఉత్తర అక్షాంశం, 80.815642 తూర్పు రేఖాంశం వద్ద ఉంది. ఊరిబయట పరుపురాతి బండల మధ్య గుహలో ఈ శిలాశ్రయం వెలుగులోకి వచ్చింది. గతంలో ఇదే బృందం కాశీపేట, ప్యారారం, లింగన్నపేట, ముచ్చింతల ప్రాంతాల్లో కూడా రాతిచిత్రాల తావులను గుర్తించింది.

**యుద్ధరంగ చిత్రాలు – జంతువుల అకృతులు**

ఈ రాతిచిత్రాలు ఎరుపు, తెలుపు రంగుల్లో చెక్కబడ్డాయి. పెద్ద రాతి కాన్వాస్‌పై యోధులు విల్లు, కత్తులు ధరించి పోరాడుతున్న యుద్ధరంగ దృశ్యం ప్రధాన ఆకర్షణ. తలపడుతున్న యోధులు, గెలిచిన వారు, ఓడిన వారు వేర్వేరుగా చిత్రించబడ్డారు. ఏనుగు, పులి, గుర్రం వంటి జంతువుల బొమ్మలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని చిత్రాలు మంచికుంచెలతో వేసినట్లుగా తాజాగా మెరిసిపోతున్నాయి.

**నృత్యం, వేట,సామూహిక జీవనం**

ఈ తావులో పుల్లగీత శైలిలోని బొమ్మలు అధికంగా ఉన్నాయి. చేతులు పట్టుకుని నృత్యం చేస్తున్న మనుషులు, ఆయుధాలు పట్టుకుని సామూహికంగా కదులుతున్న వీరులు, ఎద్దు, గుర్రంపై స్వారీ చేస్తున్న మనిషి, తాబేలు వంటి జలచర ఆకృతి, వేటాడిన జంతువులను మోసుకెళ్తున్న నలుగురు వ్యక్తుల బొమ్మలతో పాటు అనేక చిత్రాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకంగా, తెలుపు రంగులో గుర్రంపై స్వారీ చేస్తున్న వీరుడు ఎరుపు చిత్రాల మధ్య స్పష్టంగా నిలుస్తున్నాడు. తెలుపు చిత్రాలపై తర్వాత వేసిన ఎరుపు చిత్రాల కారణంగా కొన్నింటి స్పష్టత తగ్గింది.

**చారిత్రాక ప్యాముఖ్యం**

ఈ ప్రాంతంలో లభించిన సూక్ష్మరాతి (మైక్రోలిథిక్) పనిముట్లు, చిత్రాల వర్ణాలు, శైలి, వస్తుపరమైన విశ్లేషణల ఆధారంగా ఈ తావు కొత్తరాతి యుగం నుండి మధ్యరాతి యుగం, అక్కడి నుంచి చారిత్రక యుగం వరకు మానవ ఆవాసంగా ఉపయోగించబడ్డదని నిపుణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."కీసర మండలంలోని యాద్గార్ పల్లిలో కనుగొన్న ఈ రాతిచిత్రాలు తెలంగాణ చరిత్రలో ఒక విలువైన కొత్త అధ్యాయం. ఇక్కడ కనిపించిన యుద్ధరంగ దృశ్యాలు, విల్లు, కత్తులు పట్టుకుని పోరాడుతున్న వీరులు, ఏనుగు, పులి, గుర్రాల చిత్రాలు, వేటాడిన జంతువులను మోసుకెళ్తున్న వ్యక్తుల బొమ్మలు ఆ కాలం మనిషి జీవన విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తెలుపు చిత్రాలపై ఎరుపు చిత్రాలు వేసిన విధానం ప్రత్యేకత. సూక్ష్మరాతి పనిముట్ల ఆధారంగా చూస్తే ఈ తావు మధ్యరాతి యుగం నుంచి చారిత్రక యుగం వరకు మానవ ఆవాసంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది" అని పరిశోధకులు అహోబిలం కరుణాకర్, ఎండి. నసీరుద్దీన్ తెలిపారు.

కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ పేర్కొంటూ,..

ఆ ప్రాంతంలో ఆయా కాలాల మానవులు వినియోగించిన రాతి పరికరాలు, వాటిని నూరేందుకు వాడిన గ్రూవ్స్ కూడా వెలుగు చూశాయి. వీటిపై మరింత పరిశోధనలు జరిపితే, కొత్త విషయాలు వెలుగు చూసే వీలుంటుంది, వీటిని భావి తరాలకు అందించేలా కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణలో ఇప్పటివరకు గుర్తించబడిన రాతిచిత్రాల తావులు 86 కాగా, వాటిలో 46 తావులను కొత్త తెలంగాణ చరిత్ర బృందం గుర్తించడం గమనార్హం. యాద్గారపల్లి రాతిచిత్రాల తావు తెలంగాణ ప్రాచీన సంస్కృతికి కొత్త వెలుగుని జోడించి, చారిత్రక వైభవానికి మరో మైలురాయిగా నిలిచింది.

# నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య భద్రతే పౌండేషన్ లక్ష్యం

- తండాలో మొబైల్ హెల్త్ క్యాంపుకు విశేష స్పందన
- 400 మందికి ఆరోగ్య పరీక్షలు
- ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి, ఉచిత ఆరోగ్య సేవలు అందించడమే ఫౌండేషన్ సంకల్పం
- టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) : నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య భద్రతే ఐక్యత పౌండేషన్ లక్ష్యం అని,మీ ఆరోగ్యం – మా బాధ్యత

అ నె నినాదంతో మొబైల్ హెల్త్ క్లినిక్ లు నిర్వహించడం జరుగుతుందని టాస్క్ సి ఓ ఓ ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మేడిగడ్డ తండాలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే మా లక్ష్యం, ప్రతి మారుమూల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 600 మందికి పైగా క్యాంప్ ను సందర్శించగా అందులో 400 మందికిపైగా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగాప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి, ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందిం చాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవల ద్వారా ముందుకు వెళు‌న్నామని, అందులో భాగం గానే మండలంలోని మేడి గడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1మెడిహబ్ వారి మొబైల్ క్లినిక్ ద్వారా ఈ ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్యాంప్‌లో సి బి పి, క్రియాటినిన్, యూరియా, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, గ్లూకోజ్ వంటి



ముఖ్యమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని, స్థానిక ప్రజలకు ఆరోగ్యం భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు, రక్త పరీక్షల ప్రకారం వైద్యులు అందించే ముఖ్యమైన సలహాలు, సూచనలు, ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ప్రజలకు సంభవించేవ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన, చర్యలపై జాగ్రత్తలు తెలియజేయడం మా ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, సీనియర్ నాయకులు పురుషోత్తం, చంద్రు నాయక్, డీలర్ కిషన్, కుమార్, మల్లేష్, నవీన్, తావ్ నాయక్, తక్రియ, టాఖ్య లతో పాటు, తండాలోని మహిళలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, భద్రతల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలి

● కీసర పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ నిర్వహణ

● బాధ్యత సూచనలు చేసిన కీసర సిఐ ఆంజనేయులు

**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 17):** శాంతి భద్రతల మధ్య వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కీసర సీఐ ఆంజనేయులు సూచనలు చేశారు. ఆదివారం కీసర పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువత భక్తులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వివిధ పార్టీల నేతల అభిప్రాయాలను సలహా సూచనలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకోవాలన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చెరువు వద్ద క్రేన్లను, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద అవసరమైన లైటింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. వినాయక మండపాల వద్ద ఎవరు కూడా అసహ్యం కార్యక్రమాలకు పాల్పడకూడదని పర్యవేక్షణ విషయంలో పోలీసుల గట్టి నిగా ఉంటుందన్నారు. రోడ్డుకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేసుకోవద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండేలా మండపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన మిలాద్ ఉన్ నబి ఉత్సవం ఉన్న కారణంగా మసీదుల వద్ద వారి ప్రార్థనలకు అంతరాయం కలిగించవద్దని సూచించారు. హిందువుల పండగకి ముస్లింలు, ముస్లింల వేడుకలకు హిందువులు సహకరించుకొని ఈ యేడు ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు సహకరించాలని సమావేశానికి విచ్చేసిన ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు సీఐ ఆంజనేయులు కోరారు. సమావేశంలో ఎస్ఐలు వెంకటేష్, హరిప్రసాద్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# ఉద్యోగాల కోసం కాకుండా నూతన స్టార్టప్‌లు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు సృష్టించాలి

**- జెఎన్ టియు వైస్ ఛాన్స్లర్ ఆచార్య టి.కిషన్ కుమార్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) :** ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులు నూతన స్టార్టప్‌లు ఏర్పాటు చేసి దాని ద్వారా ఉద్యోగాలు సృష్టించాల ని, దేశ అభ్యునతికి కృషి చేయాలని జెఎన్ టియు హైదరాబాద్ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపే ట్ శ్రీనిధి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆదివారం జరిగిన 25వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని శ్రీనిధి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ కె.టి.మహీతో కలసి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు నేర్చుకున్న విద్యా నైపుణ్యతలను సమాజ శ్రేయస్సుకోసం వినియోగించాలని, సమాజంలోని ప్రజల అవసరతను గుర్తించి దానికి అనుగుణంగా నూతన స్టార్టప్‌లు ప్రారంభించి మీరు ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు చదువు అయిపోయిందని కాకుండా నిత్య విద్యార్థులుగా అధ్యాయణాలు చేస్తుండాలని తెలిపారు. అంతకు ముందు ఛైర్మన్ డాక్టర్ కె.టి.మహీ మాట్లాడుతూ శ్రీనిధి యాజమాన్యం విద్యార్థులకు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించే విధంగా కృషి చేస్తుందని, విద్యార్థులు మన చుట్టు ఉన్న వనరులను ఉపాధి అవకాశాలుగా మల్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సీఈఓ కె.అభిజిత్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.సిహెచ్.శివారెడ్డి, ఆధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న జెఎన్ టియు వైస్ ఛాన్స్లర్ ఆచార్య టి. కిషన్ కుమార్ రెడ్డి.**



**విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందిస్తున్న జెఎన్‌టియు వైస్ ఛాన్స్ లర్ కిషన్ కుమార్ రెడ్డి.**

# కుక్క కాటు బాధితుతులను పరమార్శించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్...

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 17).** పరిగి పట్టణంలో వీధి కుక్కల దాడిలో గాయపడిన క్షతగాత్రులను ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వైద్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కుక్క కాటుకు సంబందించిన మందులు పరిగి ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని అన్ని రకాల మందులు పరిగి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కలకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వాటికి కావలసిన ఆపరేషన్ చేసే విధంగా వెటర్నరీ వైద్యులతో మాట్లాడానని ఈ విషయం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించినట్లు పేర్కొన్నారు.



కుక్క దాడిలో గాయాలపాలైన బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.




డాక్టర్‌తో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

# రేపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రాక

● బిజెపి దోమ మండల అధ్యక్షులుబొంగు మల్లేశం

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 17)ః రేపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు వికారాబాద్ జిల్లాకు రానున్నట్లు బిజెపి దోమ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం తెలిపారు. మండలంలో ప్రతి ఒక్క బీజేపి నాయకులు హాజరై ఆయనకు ఘన స్వాగతం పలుకాలని తెలిపారు.



## ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

లంబాడీ కిషన్ అలియాస్ కేతావత్ కిషన్ నాయక్ తండ్రి శేష్య. గ్రామం: గంజిపల్లి తండా, మండలం: దోమ, జిల్లా :వికారాబాద్ నేను ఈ నెల 02 ఆగస్టు 2025 శనివారం నాడు పరిగి కూరగాయల మార్కెట్‌కి వెళ్ళి కూరగాయలు కొనుగోలు చేసే సమయంలో బ్యాగులో నుండి నా ప్లాట్ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. డాక్యుమెంట్ నెంబర్: 504/2001 కావునా ఎవరికైనా నా డాక్యుమెంట్స్ దొరికితే సమాచారం ఇవ్వగలరని మనవి.

ఇట్లు

లంబాడీ కిషన్ అలియాస్ కేతావత్
కిషన్ నాయక్. గ్రా: గంజిపల్లి తండా,
మం:దోమ జిల్లా: వికారాబాద్.
ఫోన్ నెంబర్: 9100733009

# ఆధ్యాత్మిక భావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

▶▶ కలకొండలో పోచమ్మదేవత విగ్రహప్రతిష్టాపణోత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ▶▶ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్య అతిధులకు సత్కరించిన బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి, ఉత్సవ నిర్వాహకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17): ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని వారు కోరారు. మాడ్గుల మండలం కలకొండలో మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఫుడ్ కమీషన్ చైర్మన్ లు మాట్లాడుతూ కలకొండలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను, ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ వైస్ ఎంపిపి ఐజాక్, కలకొండ మాజీ సర్పంచ్ రాత్లావత్ జైపాల్‌నాయక్, మాడ్గుల సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,, బిఆర్ఎస్ కలకొండ గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి ఎల్లికంటి సైదులు, బిఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, యాదయ్య, చందురెడ్డి, శివ, బాలరాజు, మాడ్గుల మండల బిఆర్ఎస్ యువజన విభాగం కోశాధికారి గోరెంట్ల మల్లేష్, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

## మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ సమక్షంలో గులాబి కండువా కప్పి ఆహ్వానం



మాంచాల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17): కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో యువకులు చేరారు. ఇబ్రాహింపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, పున్నం రాము, మాడ్గుల కృష్ణలు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయ్యిందని అన్నారు. నియోజకవర్గాన్ని గాలికి వదిలివేసారని, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యం కాదని విమర్శించారు. గత 10 ఏళ్లలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని జోస్యం పలికారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిందం రఘుపతి, నూతనగంటి శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాషా, నాయకులు చిందం జంగయ్య, వినోద్, ఎల్. జంగయ్య, ఐలయ్య, సంతోష్‌రెడ్డిలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు కాత్రోత్ వెంకటేష్, ప్రవీణ్, హరికిషన్, ఎస్. మహేష్, బాలాజీ, బలరామ్, ప్రవీణ్, మోహన్, హనుమంతు, మోహన్, ఉదయ్ కిరణ్, మోహన్ కుమార్, వినోద్, రజినికాంత్, నర్సురామ్‌లు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలి

**–జైరామ్ రియల్ ఎస్టేట్ అధినేత, మణికంఠ థియేటర్ ప్రొ. శ్రీకాంత్‌రెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17) : ప్రతి ఒక్కరు సామాజిక సేవలో ముందుండాలని జైరామ్ రియల్ ఎస్టేట్ అధినేత, చేవెళ్ల మణికంఠ థియేటర్ ప్రొ. గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు యువనాయకులు కృష్ణమోహన్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా పామెన గ్రామంలో జైరామ్ ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ అధినేత, చేవెళ్ల మణికంఠ థియేటర్ ప్రొ. గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి దంత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సాయితేజరెడ్డి గ్రామానికి చెందిన దాదాపు 126మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. ఈ వైద్యశిబిరంలో గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, వృద్ధులు దాదాపు 126మంది దంత వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈసందర్భంగా గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.... సామాజిక సేవలో ప్రతి ఒక్కరు ముందుండి ప్రజలకు మంచి చేయాలని పిలుపునిచ్చారు. పామెన గ్రామానికి చెందిన యువనాయకుడు బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ జన్మదిన సందర్భంగా ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కృష్ణమోహన్ ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఈసంవత్సరం కూడా గ్రామంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సామాజిక సేవ దృక్పథంతో సేవలందించడం ఆనందంగా ఉందన్నారు. యువనాయకులు కృష్ణమోహన్ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పామెన గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# బిజెఎంసిలో రోహింగ్యాల సంచారంతో ఉలిక్కిపడ్డ స్థానికులు



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓం నగర్ కాలనీలో ఆదివారం మధ్యాహ్నం రోడ్లపై చెత్త చేదారాలను వేరుకుంటున్న ఇద్దరు వ్యక్తులను చూసి అనుమానంతో స్థానిక నాయకుడు నవీన్ ముదిరాజ్ వారిని ప్రశ్నించగా. పొంతన లేని సమాధానం చెబుతుండడం వలన అనుమానంతో వారిని నిలదీయగా. తాము రోహింగ్యాదేశస్థులమని తెలిపారు. రోహింగ్యాలు తమ ప్రాంతంలో సంచరించడంతో ఆయన ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. అనంతరం వారిని బెదిరించి అక్కడి నుండి వెళ్ళగొట్టారు. ఈ మేరకు నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తమ ప్రాంతంలోకి రోహింగ్యా దేశస్తులు చెత్తాచెదారాలను వేరుకోవడానికి వస్తున్నారని అన్నారు. ఎవరికైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి

**మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17): అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని మాజీ ఉప సర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి కోరుకున్నారు. ఆదివారం మండలంలోని అగర్‌మియాగూడలో శ్రావణమాసం పురస్కరించుకుని భోనాల పండగను వైభవంగా నిర్వహించారు. డప్పుచప్పుల్లు, శివసత్తుల పూనకాలు, ఆటపాటలతో భక్తులు భోనాలతో అమ్మవారి దేవాలయంకు వెళ్లి భోనం నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు సీహెచ్ రవిందర్, జంగారెడ్డి, సంతోష్ రెడ్డి, మహేందర్, వడ్డేపల్లి మల్లారెడ్డి, పప్పు యాదవ్, నీరటి పాండు, గణేష్, పెద్దిరాజు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జనాష్టమి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 17): శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కొత్తూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ యువకులు ఉట్ల క్రీడను ఆనందోత్సవాలలతో జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో భజనలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో యాదవసంఘం యువకులు నత్తి ఐలయ్య యాదవ్, యాదగిరి యాదవ్, నత్తి రమేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నత్తి మల్లేష్ యాదవ్, మణికంఠ యాదవ్, రాజు యాదవ్, మహేందర్‌యాదవ్, సతీష్ చారీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్న పీసరి వినయ్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పీసారి వినయ్ రెడ్డి 26 సార్లు రక్తదానం చెసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచాడు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అత్యవసర పరిస్థితుల్లో శస్త్రచికిత్సల కోసం. మరియు థలసేమియా బాధిత పిల్లల కోసం రక్తం ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. థలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతినెల రక్తాన్ని మార్పిడి చేయాలని అలా చేయకపోతే వారు బ్రతకలేరన్నారు. ఇంత భయంకరమైన వ్యాధితో వేల మంది చిన్నారులు బాధపడుతున్నారని వారి కోసమైనా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచించారు. ఈ భూమిపై రక్తాని సృష్టించడానికి ప్రత్యామ్నాయం మార్గం లేదని మనుషుల ద్వారానే రక్తం అందుతుందని . కాబట్టి ప్రతి మనిషి రక్తదానం చేసి మానవ సేవ చేయాలి పేర్కొన్నారు. ఒక చిన్న సహాయం ఎన్నో ప్రాణాలను రక్షించగలదని వ్యాఖ్యానించారు.

# పరిగిలో రెచ్చిపోయిన కుక్క...

- ఒక్కరోజే 16 మందిపై దాడి...
- పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స...



**డాక్టర్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మెన్ ముకుంద అశోక్.**



**కుక్క కాటు బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముకుంద అశోక్.**

పరిగి. మేజర్ న్యూస్. (ఆగస్ట్ 17). కుక్కల దాడిలో 16 మంది గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన సంఘటన పరిగి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పరిగి పట్టణంలో ఒక కుక్క హౌసింగ్ బోర్డు కాలని, ఖాన్ కాలనీ, మార్కెట్ యార్డులో, పలు వీధుల గుండా తిరుగుతూ 16 మందిపై దాడి చేయడంతో గాయాల పాలయ్యారు. వీరందరూ పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. పరిగి పట్టణంలో ఒక్కసారిగా 16 మందిపై ఒక్క దాడి చేయడం వల్ల పట్టణం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పట్టణ ప్రజలు ఇళ్ల లో నుండి బయటకు రావాలంటే పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. దీంతో మున్సిపల్ కమిషనరు పట్టణ వాట్సప్ గ్రూపులో కుక్కల వల్ల జాగ్రత్త ఉండాలని కమిషనర్ వాయిస్ మెసేజ్ పెట్టి పట్టణ ప్రజలకు సూచించారు.



**కుక్క దాడిలో గాయాల పాలైన బాధితుడు.**

- **పట్టణ ప్రజల ఆరోగ్యం పట్టదా....**
- **వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి...**
- **పరిగి మున్సిపల్ మాజీ చైర్మెన్ ముకుందా అశోక్.....**

పరిగి పట్టణంలో కుక్కలు దాడి చేస్తూ గాయపరిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం కరెక్ట్ కాదని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలనీ పరిగి మున్సిపల్ మాజీ చైర్మెన్ ముకుంద అశోక్ డిమాండ్ చేశారు. కుక్క దాడిలో గాయపడిన బాధితులను ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ అరవింద రావు, నార్మక్స్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పి ఏ సిఎస్ వైస్ చైర్మన్ శివన్నోళ్ల భాస్కర్ లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గాయాలతో ఆసుపత్రికి వెళ్తే మందులు లేవని తాండూరు, వికారాబాద్ ఆసుపత్రికి రేఫర్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. పట్టణంలో మరింత మంది కుక్క దాడిలో గాయపడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా కుక్క కాటుకు సంబంధించిన మెడిసిన్ లేకపోవడంతో వైద్యులు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మెడిసిన్ లేకపోవడంతో అయోమయంలో బాధితులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 45 రోజులుగా విపరీతమైన కుక్క కాటు కేసులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా కూడా తగిన మెడిసిన్ లేకపోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కనిపిస్తోందన్నారు.

# గిరిజనుల ఆరాధ్య పండుగ తీజ్...

## గుగులోతు రవి నాయక్, రాములు నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**మేడిపల్లి, మేజర్ న్యూస్( ఆగస్టు 17):** గిరిజనుల ఆరాధ్య పండుగైన తీజ్ వేడుకలు సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ 06 పార్క్ ఆవరణలో ఘనంగా జరిగాయి. 9 రోజుల పాటు జరిగిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకలు లంబాడీల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి.ఈ పండుగ సందర్భంగా బుట్టలలో విత్తనాలను నాటుతారు. చివరిరోజు మొలకెత్తిన గిన్నెలను మహిళలు చెరువులో ముంచుతారు. తీజ్ వేడుకల సందర్భంలో స్త్రీలు మేరమైయాడిని, జగదాంబను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. పెళ్లికాని యువతులు మంచి భర్తను పొందడానికి దేవత ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. వివాహిత మహిళలు తమ భర్తల క్షేమం కోసం ప్రార్థిస్తారు.మట్టితో అలంకరించిన దేవాలయం లాంటి కట్టడం చుట్టూ చేరి ప్రదక్షిణలు చేస్తూ సంప్రదాయ నృత్యాలు చేస్తారు. వర్షాకాలంలో పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా, తండ ప్రజలు ఎలాంటి అంటు వ్యాధుల బారిన పడకుండా సీత్లా భవాని రక్షిస్తుందని గిరిజన లంబాడీల విశ్వాసం.పంటలు సమృద్ధిగా పండాలని, పాడి పశువులు క్షేమంగా ఉండాలని సీత్ల తల్లికి మొక్కులు తీర్చుకొని, సప్త మాతృకలైన మేరామా, తొల్జా, మంత్రాల్, కంకాళీ, హింగ్లా, ద్వాల్లాగర్, సీత్ల భవానీలను పూజిస్తారు. గిరిజన లంబాడీల సంస్కృతీ సంప్రదాయాలకు సీత్లా పండుగ ప్రతీకగా నిలుస్తుంది. వనదేవతలను కీరిస్తూ ఆట పాటలతో పాటలతో నృత్యాలు చేయడం జరుగుతుందని గిరిజన నాయకులు తెలిపారు. ఈ పండుగ తొమ్మిది రోజులుగా సాగుతూ భోగ్ బండార్‌తో ముగుస్తుంది. ఈ క్రమంలో గుగులోతు రవి నాయక్, లునవత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నెహ్రూ నాయక్, అంగోతు రవి నాయక్,ఓం సింగ్ నాయక్,లునవత్ రాములు నాయక్,శ్రీనివాస్ నాయక్,మల్లు నాయక్, హరిలాల్ నాయక్ ఆనంద్ నాయక్,రమేష్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# నేడు మేడ్చల్ కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయ్ పాపన్న జయంతి




**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి.ఝాన్సీ రాణి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 17):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేడు ఉదయం 10.30 గంటలకు సర్దార్ సర్వాయ్ పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘాల నాయకులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి. ఝాన్సీ రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి ఎమ్మెల్యే డి.సి.సి.అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి





**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):** దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లిలో ఆదివారం నాడు పటేల్ ఫంక్షన్ హాల్లో పరిగి వ్యవసాయ శాఖ డైరెక్టర్ మిాదింటి బద్రి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పరిగి ఎమ్మెల్యే డి.సి.సి.అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పి.సి.సి సభ్యులు డాక్టర్ టి.రితిక్ రెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, దొమ మండల యూత్ అధ్యక్షులుజి. శ్రీకాంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, చక్రధర్ రెడ్డి, రాజు,వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ సెక్రటరీకి ఎల్ ఈ డి లైట్‌ల అందజేత

- మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి



నవాబు పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):నవాబ్ పేట్ మండల పరిధి లోని చిట్టిగిద్ద గ్రామంలో ఎల్ ఇ డి లైట్స్ ఏర్పాటు చేసేందుకు చేసేందుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏర్వా శ్రీహరి పంచాయతీ కార్యదర్శికి ఎల్.ఇ.డి లైట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి ఇక మీద ఎలాంటి అవసరాలు ఉన్నా తన వంతు కృషి చేస్తానని, త్వరలో గ్రామానికి కావలసిన కనీస వసతుల పైన దృష్టి పెట్టి నా తరపున చిట్టిగిద్ద గ్రామ పంచాయతీకి ప్రణాళిక ప్రకారం అన్ని సహాయసహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జి.ఆనందం, జి.శ్రీనివాస్. డి సుధాకర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

★కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ 2024-25 బ్యాచ్ పదవతరగతిలో ఉత్తమ ప్రతిభకనబర్చిన ముగ్గురు విద్యార్థులకు నగదు పురస్కారం అందజేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17): చిన్నారుల్లో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికితీసేలా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులంతా వారి పిల్లల అభిరుచులను గుర్తించి కృషిచేయాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బాలాజీ ఎలక్ట్రికల్స్ అధినేత కాసుల వెంకటేష్ కోరారు. ప్రతిభకలిగిన విద్యార్థులకు ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో పాటు విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడానికి ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత పదేండ్ల నుండి వరుసగా ప్రతియేటా పదవతరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభకనబర్చిన ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేస్తుంటారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మాజీ ఎంపిటిసి మొక్తాల అలివేలు పర్వతాలుగౌడ్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భట్టు ధర్మారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, కాసుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి 2024-25 ఎస్సెస్సీ బ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులు వి. సూర్యకుమార్, కె. దీక్షిత, జి. లక్ష్మిప్రసన్నలకు ప్రథమస్థాయికి 5వేల రూపాయలు, ద్వితీయస్థాయికి 3వేల రూపాయలు, తృతీయస్థాయికి 2వేల రూపాయల నగదు పురస్కారం కాసుల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రతియేటా నగదు పురస్కారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరగోని జంగయ్య, పడాల పోచయ్య, యాచారం శేఖర్, మల్లోజు శివచారి, మసున అశోక్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సువర్ణలక్ష్మి, శోభన్‌బాబు, చంద్రశేఖర్, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, నాగేష్, శేఖర్, జయప్రద, శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

-విద్యావ్యవస్థ పటిష్టత కోసం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి -లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో అడ్డుకుంటాం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17) :తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని వెంటనే నియమించాల్సిందిగా ఏబీవీపీ చేవెళ్ల టౌన్ సంయుక్త కార్యదర్శి కిచ్చన్నగారి వివేకానందరెడ్డి రాష్ట్ర సభపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చేవెళ్లలో ఓ వివాహ కార్యక్రమానికి రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం అక్కడే ఉన్న ఏబీవీపీ చేవెళ్ల టౌన్ సంయుక్త కార్యదర్శి కిచ్చన్నగారి వివేకానందరెడ్డి సభాపతిని కలిశారు. తాను ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా పరిచయం చేసుకున్నారు. సభాపతికి చేతిలో చేయి కలిపి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని కోరారు. లేదంటే తమను రోడ్డు మీద చేవెళ్ల ఏబీవీపీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని చెప్పారు. ఇప్పటికే విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో విద్యార్థుల సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ పటిష్టత కోసం విద్యార్థతలకు మెరుగైన సౌకర్యాల కోసం వెంటనే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కోరారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్ లు అన్నారు. ఈ మేరకు ఆదివారం మామిడిపల్లి 11వ వార్డు కార్యాలయంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పేదలందరూ సన్న బియ్యం తినాలనే ఆకాంక్షతో కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నారన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. గతంలో దరఖాస్తు చేసుకొని నిరుపేదలు మరల దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ కుమార్ గౌడ్, మంకాల భాస్కర్, పవన్ కుమార్, చెన్నయ్య, గ్రామ పెద్దలు సుక్క దాసు, లోద్దిల యాదగిరి, మహేందర్ ముదిరాజ్, వార్డ్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో వర్ణిక మేకప్ స్టూడియో ప్రారంభం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17) ః చేవెళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వర్ణిక బ్యూటీ పార్లర్(మేకప్ స్టూడియో)ను కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవర సమత, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళలు స్వయంగా వాయపార రంగంలోకి రావడం హర్షనీయమని, సమాజ ఆర్థికాభివృద్ధికి మహిళల పాత్ర మరింత బలపడుతుందన్నారు. మహిళలు అందం, ఆరోగ్యపరంగా మరింత శ్రద్ద చూపుతూ ఆధునిక పద్దతులను అవలంభిస్తున్న తరుణంలో ఇలాంటి పార్లర్లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. యువతికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళా సాధికారతకు దోహదపడే కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అనురాధ, బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు లాస్య, కుటుంబ సభ్యులు, స్థానిక మహిళా నాయకులు, యువతులు పాల్గొన్నారు.



# మార్వాడీలు భారత పౌరులు కాదా..?

-శంషాబాద్ బీజేపీ ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి..బాల్ రాజ్

- రోహింగ్యాల గురించి మాట్లాడే దమ్ము ఉందా



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) : భారత దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది మార్వాడీల జోలికి వెళ్తే సహించేదిలేదని బీజేపీ శంషాబాద్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ అన్నారు. మార్వాడీలు ఈ దేశ పౌరులని వారు ఎక్కడైనా నివసించవచ్చునని వారు ఏ రాష్ట్రంలోనైనా వ్యాపారాలు చేసుకోవచ్చునని వారికి భారత రాజ్యాంగం కల్పించిందని బిజెపి శంషాబాద్ మండల ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజు అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొ బ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం చేస్తున్నారని శంషాబాద్ మండల్ బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి తెలుగు రాష్ట్రాలకే కాదు దేశానికి కూడా మంచిది కాదు అని మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసిపోయారని భారత రాజ్యాంగం ప్రకారం మన దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు వారికి ఉందని అన్నా అన్నారు అలాగే నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది ఈరోజు కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే కొందరు వ్యక్తులు కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక సంతోషం పొందాలని చూస్తున్నారని మయన్మార్ బంగ్లాదేశ్ నుంచి వచ్చినా రోహింగ్యాలు వ్యాపారం చేసుకోవడం లేదా అని వారి పట్ల ఎందుకు మీరు గో బ్యాక్ అనడం లేదని ముందుగా మన దేశం రాష్ట్రం నుండి రోహింగ్యాల ను గో బ్యాక్ అని అనండి అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండా సమాజంలో కల్లోలమ్ సృష్టిస్తున్నారు,తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు చేసుకోవడం లేదా అదే కూలి పనులు చేసుకోవటం లేదా అదే విధంగా మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటి అదే హిందూ సమాజం కులవృత్తులుగా భావించే వ్యాపారం,వంటి పనులను ఈరోజు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు చేసుకోవడం లేదా వాళ్లను ఎదురించే దమ్ము మీకు ఉందా అని ఆయన ఘాటు ప్రశ్నించారు. హిందూ సమాజం లో ఈ రకం గా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదిలబొమని ఈ సందర్భంగా బిజెపి శంషాబాద్ మండల ఎస్సీ మోస ప్రధాన కార్యదర్శి బాలరాజ్ హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తోనే సాధ్యం



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో మాత్రమే సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్ అన్నారు. శంషాబాద్ లో ప్రఖ్యాత శివాలయం సిద్దులగుట్ట జాతర సందర్భంగా రాచమల్ల సురేష్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలు నుండి శంషాబాద్ ప్రాంతంలో సిద్దుల గుట్ట జాతర ఎంతో వైభవంగా జరుపుకుంటూ వస్తుంది ఈ ఆలయానికి సరియైన మౌలిక సదుపాయాలు లేనప్పుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపొందిన తర్వాత శంషాబాద్ లోని ఈ ఆలయానికి గణనీయంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతు కృషి చేశారని ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన కొనియాడారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హయాంలోనే ఫైనాన్షియల్సికి మణికొండ కోకాపేట్ రాష్ట్రంలోనే అత్యంత ధనిక ప్రాంతంగా ఏర్పాటు కావడం పరిశుద్ధ విషయమని ఆయన అన్నారు. ఇకముందు కూడా రాజేంద్రనగర్ అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మండలం అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించారని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్నో నదులు తీసుకొచ్చి దేశంలోనే అత్యధిక ధనిక నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ని కొనియాడారు కొనియాడారు. రాజేంద్రుడు నియోజకవర్గం ప్రజలంతా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే ఉన్నారని ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ అన్నారు.

# ముదిరాజ్‌లు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలి

- ముదిరాజ్ మండల నాయకులు.
- ఏకగ్రీవంగా మండల నాయకత్వం.
- అద్యక్షుడలుగా పి.వెంకటేశం.


ఎన్నికైనా ముదిరాజ్ షబ్యులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు17)మర్పల్లి మండల ముదిరజ్ సంఘం నాయకులను పార్టీరయితంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మర్పల్లి మండలంలోని పులుమద్ది సాయన్న ముదిరాజ్ ఫాంహౌజ్‌లో మండలంలోని 25 గ్రామాల నుండి ముదిరాజ్ నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్‌లు ప్రతి గ్రామంలో,ప్రతి నియేజకవర్గంలో అత్యదికంగా ఉన్నా రాజకీయంగా ,సామాజీకంగా,ఆర్థికంగా వెనకపడి ఉన్నామనీ ముదిరాజ్ సోదరులందరు ఐకమత్యంగా అందరు కలిసి,మెలసి ఉండి పార్టీలకు అతీతంగా సంగాన్ని గట్టి పరుచుకొని రాజకీయంగా ఎదుగాల కొందరు సూచించారు.గత కొంత కాలం నుండి మనలను బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్పారాజకీంలో అవకాశాలు కల్పించక పోవడం సిగ్గు చేటనీ ఆరు అన్నారు.రాబోయే ఎన్నికలలో ఏపార్టీలో ఉన్న తము రాజకీయంగా అవకాశాలు తీసుకునిఎదుగాలనీ సూచించారు.ఓట్లు మావి.సీట్లు మీవా అంటూ కొందరు ప్రశ్నించారు.ప్రతి గ్రామంలో వెళ్ళలో లెక్కించే వారే గద్దెల పై కూర్చుంటూ గుప్పెడు ఉన్న మనం కింద కూరిఛ్చని చప్పట్లు కొట్టాలా అంటూ ప్రశ్నించారు. తము రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనా సీట్లు తీసుకోవాలనీ లేని పక్షంలో స్వాతంత్రా అభ్యర్థిగా నైనా పోటి చేసి రాజకీయంగా ఎదుగాలనీవారు సూచించారు.వెట్టిచాకిరి మానండి రాజ్యఅధికార దిశగా పయనించాలనీ వారు తెలిపారు. అనంతరం పార్టీలకు అతీతంగా కొంత కాలంగా ఏపార్టీలో కొనసాగకుండా స్థబ్ధంగా ఉన్న న్యూటల్‌వ్యక్తి అయిన పి.వెంకటేశంను సభ్యులు ఏకగ్రీవంగా అద్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాద్యక్షులుగాజి. నర్సింములు, (పట్లూర్)పసుల వెంకటేశం,(కల్కోడ)డి అంజి (రాపూర్)జి.కృష్ణ (కుడుగుంట) పంతులుబావి శ్రీనీవాస్ (మర్పల్లి)ప్రధాన కార్యదర్శిగా బి.మందాకర్ (బూచన్‌పల్లి) బి.రవికుమార్ (పట్లూర్) కార్యదర్శులుగా నాగడపల్లి శ్రీనీవాస్అశోక్, వెంకటేశం, బి.శ్రీశైలం, బి.శ్రీశైలం, రావులపల్లి, యాదగిరి కల్కోడ, మొగులయ్య పంచలింగాల్, ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఇక కార్యవర్గ సభ్యులుగా కె.మలేశం, పి.రాములు, యస్,సంగయ్య, మల్కేవం,నర్సింములు, అశోక్, తిమ్మాపూర్ నర్సింములుశంకర్, ఘణాపూర్,బక్కప్ప బూచన్‌పల్లి, క్రిష్ణ,లను ఏకగీవంగా సభ్యులుఎన్నుకున్నారు.


అధ్యక్షుడు పి.వెంకటేశం


ముఖయ సలహా దారులగా పులుమద్ది సాయన్న మర్పల్లి,ఉప్పరి నారాయణ బూచన్‌పల్లి,తుల్జయ్య కొత్లాపూర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం అధ్యోఉడు పి.వెంకటేశం మాట్లాగుతూ తమను మండల ంలోని సభ్యులుఏకగ్రీవంగా ఎన్నుకొవడం పై కృత ఘ్ణతను తెలిపారు.

తన పై ఉంచి బారంతో మండలలంఓని అన్ని గ్రామాలలో ఉన్న ముదిరాజ్ సభ్యులను పార్టీ రయితంగా ఏ పార్టీలో ఉన్నా సరే అందరిని కలుపుకొని పోతూ సంఘాన్ని అభివృద్ధి చేస్తూ ఏగ్రామంలో ముదిరాజ సోదరులకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన తన శాయశక్తుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వెంకటేశం ముదిరాజ్ తెలిపారు.కొందరు రాజకీయ నాయకులు రాజకీరంగు రుద్దుతూ తమ తమ మధ్య విషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తూంటారు అలాంటివిషయాలను ఉంటే పట్టించుకోకపోవడము మంచిదనీ నా అభిప్రాయమనీ ఆయనతెలిపారు.

# నేడు తట్టెపల్లి అంబురామేశ్వర జాతర...

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటి సభ్యులు
- కర్ణాటక సరిహద్దు నుండి పెద్ద సంఖ్యలో రానన్న భక్తులు




పూజలు అందుకుంటున్న శివయ్య


అంబురామేశ్వర దేవాలయం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 17)**ః

వికారాబాద్ జిల్లా ... కర్ణాటక సరిహద్దు ... తాండూరు నియోజక వర్గ ... పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామ శివారు దట్టమైన అడవి ప్రాతంలో సకల జనుల సకల కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారమై, శ్రావణ మాసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న అంబురామేశ్వర స్వామి జాతర నేడు చివరి (సోమవారం) జరుగనుందని ఆలయ కమిటి సభ్యులు తెలియచేశారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్ర శాదీపూర్, కుంచారం సేడెం ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని, ఆలయ దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. 18న స్వామి వారి జాతర మహోత్సవం, స్వామి వారి ఊరేగింపు, అభిషేకాలు. అలంకరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.మాజీ ప్రసా ప్రజా నిధులు, రాజకీయ నాయకులు పాల్గోంటారు. బక్తుల సౌకర్యం కోసం పెద్దేముల్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు.పెద్దేముల్ మండల కేంద్రానికి సుమారు 18 కిలో మీటర్ల దూరంలో తాండూరు-జహిరాబాద్ మార్గం, కర్ణాటక సరిహద్దుకు నాలుగు కిలో మీటర్ల దూరంలో అంబురామేశ్వర దేవాలయం ఉంటుంది. అంబురామేశ్వర దేవాలయాన్ని త్రేతాయుగంలో స్థాపించినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.నాడు శ్రీ రామ చంద్రుడు అటవి మార్గంలో వెళుతుండగా చీకటి పడటంతో ఇక్కడ సేద తీరాడు.దాహం వేయడంతో ఉన్న బాణంతో గంగను పైకి తెప్పించాబు.అక్కడే లింగాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు.అందుకే దానిని అంబురామేశ్వర దేవాలయంగా పేరు వచ్చినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.దేవాలయం పక్కన పులి గృహం కూడ ఉంది.గతంలో మునులు, మహర్షులు భజన కీర్తనలు చేసేదని చెబుతున్నారు.ముఖ్యంగా ఆలయం పక్కన ఓ ఆశోక చెట్టు ఉంది.దాని ఆకులు గుండం లో వేస్తే మునిగి పోతాయి.అదే ఇతర ఆకులు వేస్తే మునుగవు. భక్తులు దీనిని చూసి ఆచర్య పోతారు. దేవాలయం పక్కన నీరు కొండల నుండి నిరంతంగా పారుతుంది.శ్రాణ మాసం నెల రోజుల పాటు ఇక్కడ భజనలతో పాటు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నధాన కార్యక్రమాలు కూడ జరుపుతు న్నారు. సోమవారం, శనివారం లింగంకు పురోహితులచే ప్రత్యేక పూజలు చేయిస్తున్నారు.

**శివుడుని ప్రతిష్టాపన...**

అంబురామేశ్వర దేవాలయం వద్ద తట్టెపల్లితో పాటు పలు గ్రామాల పెద్దలు ,భక్తులు, ఆలయ కమిటి సభ్యులు దాతల సహకారంతో నూతనంగా మహ శివుడి విగ్రహన్ని ప్రతిష్టించారు. అక్కడ కూడ ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని ఆలయ కమిటి సభ్యులు తెలియచేశారు.జాతరకు వచ్చు భక్తులు పోలీసులకు, ఆలయ కమిటి సభ్యులకు సహకరించాలని ,జాతరను విజయవంతం చేయాలని కోరారు.


నంది నోట్లో నుండి నీరు వస్తున్న దృశ్యం

# వినాయక చవితిని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ విజయ వర్ధన్

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17):**
వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, ఐక్యతతో జరుపుకోవాలని పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం తూ ముకుంట మున్సిపాలిటీ దేవరయంజాల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర దేవస్థానం వద్ద సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీఐ విజయవర్ధన్ మాట్లాడుతూ, 1894లో బాలగంగాధర్ తిలక్ గణేశుని గృహ పూజను ఒక గొప్ప ప్రజా కార్యక్రమంగా మార్చి సర్వజనిక్ గణేష్ ఉత్సవంకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ఆ రోజుల్లో ఊరేగింపులు, సంగీతం, అన్నదానం ద్వారా ప్రజలందరినీ ఐక్యతతో కలపడం లక్ష్యంగా ఉత్సవాలను ప్రారంభించారని వివరించారు. యువత అందరూ కలిసికట్టుగా భక్తిమార్గంలో పూజలు నిర్వహించి, శాంతియుతంగా నిమజ్జనం జరిపేలా సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎస్సై సురేందర్ రెడ్డి, జిల్లా ఆర్టీఓ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ పి. నర్సింగ్‌రావు గౌడ్, రామాలయ ధర్మకర్తలు హరికృష్ణ, జగదీశ్ గౌడ్, అలాగే మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ నాయకులు



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17)**ః దోమ మండల పరిధిలోని దిర్సంపల్లిలో ఆదివారం నాడు పటేల్ ఫంక్షన్ హాల్లో పరిగి వ్యవసాయ శాఖ డైరెక్టర్ మిాదింటి బద్రి వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు పట్లోళ్ల రాఘువేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు చాపల లక్ష్మయ్య, నర్సింలు, వివిధ గ్రాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్ రెడ్డి, కొండాయిపల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వసంత్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు




**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 17)**ః వికారాబాద్ జిల్లా దోమ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ వసంత్ నాయక్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు. గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపి ప్రజాసంఘాల తరుపున న్యాయం కోసం ఎల్లప్పుడు గిరిజన విద్యార్థి సంఘం ముందుంటుందనన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, గోపాల్ నాయక్, సునీల్ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో వీధి కుక్కల స్వైర విహారం

## ఆరుగురికి గాయాలు





కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17): కొడంగల్‌లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున కొడంగల్‌లో మున్సిపల్ కార్మికుడు జోగు అనంతయ్యపై వీధి కుక్క దాడి చేయడంతో గాయపడ్డాడు. అంతటితో ఆగకుండా మరో ఐదుగురిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ సంఘటనలో గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. వీధి కుక్కల దాడిలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకే పరిస్థితి నెలకొంది. ఏ వైపు నుంచి ఏ కుక్క దాడి చేస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

**వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్**

కొడంగల్ మున్సిపల్‌లో వీధి కుక్కల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ కోరారు. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకే పరిస్థితి నెలకొందన్నారు. చిన్న పిల్లలు, పెద్దలు ఒంటరిగా ఉన్నప్పుడు టార్గెట్ చేసి ఘోరంగా గాయపరుస్తున్నాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

**వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం**
**మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్**

వీధి కుక్కల దాడిలో ఆరుగురికి గాయాలైన సంఘటనపై మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ స్పందించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వర్షానికి కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం





బషీరాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17): గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన బోయిని బిచ్చమ్మకు చెందిన ఇల్లు శనివారం అర్ధరాత్రి (03) గంటల సమయంలో కూలిపోయింది. ప్రమాద సమయంలో బోయిని బిజ్జమ్మ కు స్వల్ప గాయాలు అయినట్లు అక్కడున్న కాలనీ వాసులు తెలిపారు.దీంతో అక్కడ ఉన్న కాలనీవాసులు, ఊపిరి పీల్చుకున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గోడలు పూర్తిగా దెబ్బతిని కూలినట్లు అక్కడున్న కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు బోయిన బిచ్చమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

# పాలకుల తీరు,ప్రభుత్వాల వైఖరి మారాలి...

- 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా ఆకలి చావులురైతుల ఆత్మహత్యలు!
- బోడుప్పల్లో 339వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఆగస్టు 17): నేటి పాలకుల తీరు,ప్రభుత్వాల వైఖరి మారాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 339వ ఆదివారం జ్ఞానమాల సమర్పన ఘనంగా జరిగింది. అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను నేటి యువతకు అందించాలనే దృఢ సంకల్పంతో, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిర్విరామంగా 339 ఆదివారాలు ఒక యజ్ఞం లాగా జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తు నత్తి మైసయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.నత్తి మైసయ్య స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించడం ఇందుకు నిదర్శనమని,79 ఏండ్ల స్వతంత్ర భారతంలో రైతుల ఆత్మహత్యలు,మహిళలు చిన్నారులపై మానభంగాలు, ఆకలి చావులు ఆగలేదని,ధనికులు మరింత ధనవంతులుగా పేదవారు నిరుపేదలుగా, గుప్పెడు సంపన్న వర్గాల చేతిలో నలిగిపోతూనే ఉన్నారని, పాలకులు, ప్రభుత్వాలు పారదర్శకంగా జవాబుదారితనంగా పనిచేసినప్పుడే బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,సతీష్, ఆటో యూనియన్ నాయకులు మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి భోనాల పండుగ



కొత్తూరులో భోనాలతో అమ్మవారి దేవాలయంకు బయలు దేరుతున్న భక్తులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17):శ్రావణమాసం సందర్భంగా గ్రామ దేవతలకు భక్తులు భోనాలు సమర్పించారు. ఆదివారం మండలంలోని కొత్తూరులో భోనాల పండగను వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు,ఘటాల ఊరేగింపు,ఆటపాటలతో భక్తులు భోనాలతో అమ్మవారి దేవాలయంకు వెళ్లి భోనం నైవేద్యం సమర్పించారు.భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుని గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరి, ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో విలసిల్లాలని భగవంతుని కోరుకున్నారు.

★కొత్తగూడలో వైభవంగా భోనాల వేడుకలు మహిళలు భక్తి శ్రద్ధలతో భోనం నెత్తిన పెట్టుకుని అమ్మవారి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గణేష్ మంటపాళ్లకు పోలీసుల అనుమతి తప్పనిసరి...

- గణేష్ నవరాత్రుల్లో సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలు నిర్వహించాలి
- సీఐ పవన్ కుమార్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 17) రాబోయే వినాయక చవితి నవరాత్రుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాంప్రదాయ బద్ధ పద్ధతుల్లో ఉత్సవాలు నిర్వహించుకోవాలని గణేష్ మంటపాలకు ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతి తీసుకోవాలని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ మం డల పరిధిలోని అన్ని గ్రామాల్లోని గణేష్ మండప నిర్వాహకులను తో పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకునే నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఏర్పాటు చేసుకునే క్రమంలో కరెంట్ వైర్లు షార్ట్ సర్క్యూట్ జరగకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు డిజె సౌండ్ సిస్టం పెట్టకుండా సాంప్రదాయ పద్ధతిలో భజనలు చేసి భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో భగవంతుని ఆరాధించాలన్నారు పోలీసుల వద్ద నుండి తమకు ఏమైనా సహాయం కావాలనుకునేవారు నిర్భయంగా వచ్చి పోలీసులను సంప్రదించవచ్చు అని తెలిపారు గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేటప్పుడు రోడ్లపై వేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న ఎస్సై సుభాష్ గణేష్ మంటప నిర్వాహకులు పాల్గొన్నారు.

# బైరాయిగూడ నార్సింగి రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన బిజిఎంసి కమిషనర్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 17) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ నుండి నార్సింగి కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం. వర్షాల కారణంగా అడుగులోతు గుంతలు ఏర్పడి వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో. కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్ నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి రోడ్డు సమస్యను పరిష్కరించాలని బి జె ఎం సి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా. ఆయన వెంటనే స్పందించి జెసిబి తో ఆదివారం రోడ్డును చదును చేయించారు. రోడ్డు వెంటనే మరమ్మత్తులు చేయించినందుకు హరీష్ గౌడ్ లక్ష్మీబాయి కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బైరాయిగూడ నుండి నార్సింగ్ కి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం రక్షణ శాఖ అధీనంలో ఉన్నందున. రక్షణ శాఖ ఉన్నత అధికారులతో చర్చించి. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

# అంకిత భావంతో పనిచేసే అధికారులకు సరైన గౌరవం దక్కింది

### – మండల పీఆర్టీయు శాఖ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 17)ః
అంకిత భావంతో పనిచేసే అధికారులకు ఎక్కడైన గౌరవం దక్కుతుందని పెద్దేముల్ మండల పీఆర్టీయు శాఖ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్ , ప్రధాన కార్యదర్శి బక్క వెంకటరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, పరిగి శాసన సభ్యులు రాంమేహన్‌రెడ్డి చేతుల మీదుగా మండల విద్యాధికారి నర్సింగ్‌రావు అవార్డు పోందడంతో అదివారం పెద్దేముల్ మండల పీఆర్‌టీయు శాఖ పక్షాన మండల ఎంఈఓ నర్సింగ్ రావుకు ఘనంగా సన్మానం చేసి సుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల పీఆర్‌టీయు శాఖ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్ , ప్రధాన కార్యదర్శి బక్క వెంకటరెడ్డి, ఉపాద్యాయులు గడ్డె గోపాల్, శ్రీనివాస్, గంజి బందెప్ప, శివకుమార్, ప్రవీన్‌జాదవ్, సురేష్, శివకుమార్,గోపి కృష్ణ, రమేష్, విజయ, నర్సిములు, బీరప్ప, వెంకటరాములు, రవీందర్‌రెడ్డి, సంతోష్, రమణ రావుతో పాటు తదితరులు పాల్గోన్నారు. పలువురు ఉపాద్యాయులు మాట్లాడుతూ మండల విద్యాధికారి నర్సింగ్ రావు జిల్లాతో పాటు రాష్ట్ర అవార్డు కూడ త్వరలో పోందాలన్నారు. మండలంలో ఏ పాఠశాలల్లో విద్యార్థులకు, ఉపద్యాయులకు ఏ సమస్యలు వచ్చిన నేను ఉన్నా ఉంటు ధైర్యం కల్పించే వారు నర్సింగ్‌రావు అని పలువురు ఉపాద్యాయులు కొనియాడారు. తనకు పర్మినెంట్ ఎంఈఓ పోస్టు లేకున్న తాను ఇందూరు పాఠశాలల్లో విధులు నిర్వమిస్తు ఉపాద్యాయుల కోసం పనిచేసున్నా రన్నారు. ఈ లాంటి వారికి మనము ఎప్పుడు చేదోడు వాదోడుగా ఉంటామని పలువురు ఉపాద్యాయులు తెలియచేశారు.


పెద్దేముల్ ఎంఈఓకు సన్మానం చేస్తున్న మండల పీఆర్‌టీయు ఉపాద్యాయులు

# పర్యటనలు తప్పా.. అభివృద్ది జరగడం లేదు..

### • బీజేపి నాయకులు వడ్ల నందు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 17)ః వికారాబాద్ ప్రాంతం నుండి రాష్ట్రానికి ప్రధాన పాత్ర పోషిస్తున్న పెద్దమనుషులు ఉన్నప్పటికి ఇక్కడి ప్రాంతానికి ఎలాంటి నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారని బీజేపి నాయకులు వడ్ల నందు అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా నష్టపోయినప్పటికి ఏ ఒక్క నాయకుడు కూడా రైతులు బరోసానిచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రజాపాలన అనే గద్దెనెక్కి రైతులను నిట్టనిలువునా మోసం చేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గానికి 5 వందల కోట్లు తీసుకెళ్లే వికారాబాద్‌నియోజవకర్గానికి మొండి చేయి చూపారని అన్నారు. కనీసం వంద కోట్లు కూడా పెట్టలేదని ఇక్కడ ఉన్న పెద్ద మనిషి కూడా ఏమి చేయని పరిస్థితిలో ఉన్నాడని అన్నారు. అతను పేరుకు పెద్దమనిషి కాని నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలం అయ్యాడని మండిపడ్డారు. ప్రస్తుతం కేంద్ర నిధులతో వికారాబాద్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సుమారు 77 కోట్లతో వివిధ పనులు జరుగుతున్నాయని అన్నారు. తూతూమంత్రంగా జిల్లా పర్యటనకు వచ్చి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారని అన్నారు. ప్రతి పక్ష నాయకుడు కూడా మోద్దునిద్రలో ఉన్నాడని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్‌కు రోజు రోజుకు వెనుకబడుతుందే కాని అభివృద్ధ చెందడం లేదని అన్నారు. ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రేపు బీజేజిల్లా అధ్యక్షులు రాంచందర్ రావు వికారాబాద్‌కు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క బీజేపి నాయకులు హాజరై ఆయనకు ఘన స్వాగతం పలుకాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి నాయకులు వడ్ల నందు

# జాతరల్లో మధ్యం మాంసం విక్రయాలు చేస్తే చర్యలు

### – పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 17)ః
ఈ నెల 18న (సోమవారం) శ్రాణ మాసం చివరి రోజున వికారాబాద్ జిల్లా క ర్ణాటక రాష్ట్ర పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామ శివారులో జరుగు అంబురామేశ్వ స్వామి దేవాలయ జాతరల్లో మధ్యం, మాంసం విక్రయాలతో పాటు మట్కా , జూదం అడిన చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు.

ఈ నెల 16న అంబురామేశ్వర దేవాలయం వద్ద జాతరకు జరుగుతున్న ఏర్పాట్లను తాండూరు రూరల్ సీఐతో కలసి ఆలయ కమిటి సభ్యులను అడగి తెలసుకోవడం జరిగిందన్నారు. దేవాలయల పరిసరాల్లోని గుండం, నంది నోటి నుండి వచ్చె జల దారణ, అక్కడ ఉన్న గుట్ట తదితర ప్రదేశాలను పోలీస్ సిబ్బందితో కలసి క్షుణంగా పరిశీలించడం జరిగిందన్నారు.

దేవాలయంకు వచ్చె భక్తులు ప్రత్యేక పూజలు చేసి, భగవంతుని ప్రసాదాలు తీసుకొని వెళ్లాలని, ఎవరైన దొంగచాటు మధ్యం, మాంసం విక్రయాలు చేయడంతో పాటు మట్కా. జూదం అడిన కఠిన చర్యలు తప్పవన్నారు. జాతరలో భక్తులకు ఏమైన సమస్యలు ఎదురైతే వెంటనే పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందచేయాలన్నారు.

జాతరకు వచ్చె భక్తులు స్వయం నియంత్రణ పాటించి జాతరను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు ఆలయ కమిటి సభ్యులకు సహకరించాలని కోరారు. అంబురామేశ్వ దేవాలయం క ర్ణాటక రాష్ట్రంకు సరిహద్దులో ఉండటంతో గట్టి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఇందుకు ప్రతి ఒక్క భక్తుడు సహకరించాలని ఎస్ఐ వేణుకుమార్ కోరారు.


పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్

## రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈస్ట్) నూతన కార్యవర్గం ఎన్నిక...



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 17):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈటస్ట్) నూతన కార్యవర్గాన్ని ఆదివారం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా ఏ. జంగారెడ్డి, ఆర్. జితేందర్ రెడ్డి, అధ్యక్షునిగా జోలం శశి ప్రీతం యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆనంద్ గౌడ్, ఉపాధ్యక్షునిగా కె. శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జె. శ్రీనివాస్, కోశాధికారిగా సి. హెచ్. బాలమురళి బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు జోలం శశి ప్రీతం యాదవ్ మాట్లాడుతూ, "కాలనీ అభివృద్ధి దిశగా కృషి చేయడం నా ప్రాధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రధాన రహదారి విస్తరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు తనపై పెట్టుకున్న విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, కాలనీ వాసుల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్, పి. కుమారస్వామి, బాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, గోపాల్, మల్లేశ్వర్, సతీష్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, రూపేష్ గౌడ్, నవ్ నీత్ రెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లి మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అఖిల్‌ను పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 17)ః**
దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు అఖిల్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉండగా పరమర్శించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, పరిగి తాలూకా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు బడెంపల్లి భాస్కర్,మాజీ సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి, కొండాయి పల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న దోమ గ్రామ బూత్ అధ్యక్షులు టంకరి మహేష్ ముదిరాజ్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 17)ః**
దోమ మండల పరిధిలో ని బుద్లాపూర్ బీజేపీ కార్యకర్త మురారి పెళ్లి వేడుకలోపాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన దోమ గ్రామ బూత్ అధ్యక్షులు టంకరి మహేష్ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, కిష్టాపూర్ శివయాదవ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.